తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
21 నవంబర్ 2025
పేజీలు : 08
Follow :

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సకాలంలో
# లబ్ధిదారులకు అందాలి

- అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలి
- మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అండ్ దిశా కమిటీ ఛైర్మన్ పోరిక బలరాం నాయక్
- దిశా సమావేశానికి హాజరైన భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు




**ములుగు ప్రతినిధి, నవంబర్ 20(జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అండ్ దిశా కమిటీ ఛైర్మన్ పోరిక బలరాం నాయక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా కమిటీ సమావేశం పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం నకు భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, దిశ కమిటి మెంబర్ పూర్ణచందర్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దిశా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులు అంచనాలు తయారు చేసి సమర్పించిన పక్షంలో కేంద్రం నుండి నిధులు తేవడానికి సహకరిస్తానని, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజల ప్రయోజనార్ధం అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో కోల్డ్ స్టోరేజ్, గోదాం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. చేప పిల్లల పెంపకం పై జిల్లాలోని 67 సంఘాలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో కావాల్సిన చెక్ డ్యాముల ప్రతి వాదనలు పంపించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే 163 జంగాలపల్లి నుండి పసర ఫోర్ లైన్ పనులు ప్రారంభించాలని, జలగలంచ, కృష్ణాపురం, టేకులగూడెం బ్రిడ్జిల మిగతా 7లో..



# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 20 (జనంసాక్షి) :** జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి అనిత, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా సహకార అధికారి తో కలిసి డివిజనల్ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన విస్తరణ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ... జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగుతో కలిగే లబ్ధిపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో 2 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 438 ఎకరాలలో సాగు జరుగుతుందని, సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి మిగతా లక్ష్యాన్ని మిగతా 7లో..

# ప్రతి విద్యార్థికి పాఠ్యాంశం
# అర్థమయ్యే విధంగా బోధించాలి..

- విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 20 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం కోమటిపల్లి లోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, చింతగట్టులోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ముందుగా కోమటిపల్లి లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ప్రతిరోజు ఎంతమంది చిన్నారులు కేంద్రానికి వస్తుంటారని అంగన్వాడీ టీచర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఒకటి నుండి ఐదో తరగతి వరకు ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఎలా చదువుతున్నారు, ఆంగ్ల భాషలో బోధిస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టరు అడిగి. పాఠశాల విద్యార్థులతో ఆంగ్లంలోని పాఠ్యాంశాన్ని చదివించి దాని అర్థం తెలుసా అని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పాఠ్యాంశం అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలతోనే రైతుల అభివృద్ధి



- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల, నవంబర్ 20 (జనం సాక్షి):** సహకార వ్యవస్థ ద్వారానే అభివృద్ధి సాధ్యపడుతుందని, రైతులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అంది పుచ్చుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరీ ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలం ఊకల్ ఎఫ్ ఏ సి ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు వేడుకల్లో పాల్గొని, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మనకు మనం అభివృద్ధి చేసుకునే వ్యవస్థ సహకార వ్యవస్థ అని, వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ చాలా అవసరం అన్నారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందించడం, రైతులకు సాగు విధానం, ఆధునిక వ్యవసాయం, తదితరా అంశాలకు సహకార సంఘాలు తోడ్పడతాయన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని, ప్రభుత్వ సహకార సంఘాలు బలోపేతం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వం లక్ష్యం అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి వ్యవసాయంపై ఆధారపడి ఉందని, సహకార వ్యవస్థ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్, తదితర సేవలు అందిస్తున్నారన్నారు. మహిళల ఆర్థిక వ్యవస్థ పరకాల మహిళా డైరీ ఏర్పాటుకు కృషి చేస్తుందని, రైతు కుటుంబాలు గౌరవంగా ఉండాలంటే, సహకార సంఘాలు బలోపేతం కావలసి ఉందన్నారు. అలాగే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని, చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అన్నారు.

## పరామర్శించిన బలరాం జాదవ్



**నెరడిగొండ నవంబర్ 20 (జనంసాక్షి):** ఇతరుల బాధను తమ బాధగా భావించి బాధలో ఉన్న వారిని పరమర్శలో ఎప్పుడు ముందుంటారు బలరాముడు. బోథ్ మండల కేంద్రానికి చెందిన రాయిపల్లి సంతోష్ సతీష్ వారి తండ్రి రాయిపల్లి ప్రకాష్ బుధవారం చనిపోయారనే విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ గురువారం రోజున బాధితుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ

## రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

### సానుభూతిని తెలియజేసే మనోధైర్యాన్ని కల్పించారు

**నెరడిగొండ నవంబర్20(జనంసాక్షి):** వ్యవసాయ యాంత్రీ కరణ ఉప పథకం (ఎస్ఎంఏఎం) 2025-26 కింద రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయబడును. ఈ మేరకు నవంబర్ 24వ తేదీలోగ వ్యవసాయ లబ్ధిదారులను ఎంపిక చేసి యంత్రాలు ఉపకరణాలు అందజేసే ప్రక్రియ గురించి తెలియజేయడమైనదని మండల వ్యవసాయ శాఖ అధికారి పేర్కొన్నారు. రైతుల నుండి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని, రాయితీపై అందించే యంత్ర పరికరాలు బ్యాటరీలు,ఫూట్,మ్యానువాల్ ఓపెరేటర్లు 266 కలవు,పవర్ స్ప్రయర్-40,రొట్వేటర్ -18,సీడ ఫర్టిలైజర్ డ్రీల్ -4,ట్రాక్టర్ డ్రావన్ ఇంప్లీమెంట్లు -19,పవర్ వీడేర్ -2,పవర్ టిల్లర్-2,మైజ్ షెలెర్ - 1అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి కలిగిన రైతులు వ్యసా యాధికారి లేదా విస్తరణ అధికారులని సంప్రదించగలరని పేర్కొన్నారు.

## ప్రభుత్వ గెజిటెడ్ అధికారి సంతకం కోసం నానాతిప్పలు



**నెరడిగొండ నవంబర్ 20 (జనంసాక్షి):** కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్,కుల ధ్రువీకరణ పత్రం,ఏదేని ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తు పత్రాలపై గెజిటెడ్ అధికారి సంతకం కావాల్సి ఉండగా, మండలంలో గల గెజిటెడ్ అధికారులు సంతకం చేయడానికి నిరాకరిస్తున్నారని సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గెజిటెడ్ సంతకాల కోసం అధికారుల దగ్గరికి కొందరు వెళ్ళినపుడు ప్రభుత్వ పరమైన నిజపత్రాలు వివరాలు సరిగ్గా ఉన్నాయో లేవో చూసి,సరిగ్గా ఉంటే సంతకం చేయాల్సి ఉంటుందని,కానీ మేము ఈ మండలానికి సంబంధించిన వారిమి కాదు,మా పరిధిలోకి రాదు,రేపటి రోజున ఏమైనా తప్పులు జరిగితే మాకు ఇబ్బంది అవుతుందని చెప్పి కొందరు గజిటెడ్ అధికారులుతప్పించుకుంటున్నారు. ఇలా గెజిటెడ్ అధికారులు చేతులు ఎత్తేస్తుంటే సామాన్య ప్రజలు విసిగిపోతున్నారు. వారి సంతకం కోసం మం డలంలో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగిన కూడా అందరి సమా ధానం ఒక్కటే ఉండడంతో నానా అవస్థలు పడుతున్నారు. దీంతో చేసే దేమీ లేక మధ్యవర్తులను ఆశ్రయించ వలసి ఉంటుందని, మండలంలో గల గెజిటెడ్ అధికారులను మేము రెండు చేతులెత్తి వేడుకుంటున్నాం కాస్త మానవతా దృక్పథంతో ఆలోచించి మండలానికి చెందిన వారు మీరు కాకున్నా,మా మండలంలో పనిచేస్తున్నారు కాబట్టి ఇట్టి విషయంలో జర ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, సామాన్య ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాక్రే లక్ష్మణ్ ఉడుగుల అభిలాష్ దావుల దినేష్ ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

### ఉప్పరపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కన్వీనింగ్ కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట, నవంబర్ 20(జనంసాక్షి) :** ఉప్పరపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సమావేశం ఉప్పరపల్లి, లింగాపురం గ్రామాల ఇంచార్జ్ సాధు నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి చెన్నారావుపేట, అక్కల్ చెడ గ్రామాల ఇన్చార్జి నర్మెట్ట యాదగిరిలు పాల్గొని కన్వీనర్, కో కన్వీనర్ గా చిలపాక ప్రవీణ్, మేకల ప్రవీణ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడెల్లి రవి, చిలపాక అజయ్, వివేక్, రాకేష్, మేకల చందు, నమిండ్ల శ్యాం, చిలపాక వంశీ, చిలపాక అభినంద్, తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవాన్ని జరుపాలి

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్
- ప్రజా సంఘాల ఛైర్మన్ మాదాసి సురేష్

**ఆత్మకూరు, నవంబర్ 20 (జనంసాక్షి):** జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫారసు లో మేరకు ప్రతి నెల 30 తేదిన పౌర హక్కుల దినోత్సవాన్ని జరుపాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్,ప్రజా సంఘాల జెఎసి జిల్లా ఛైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి వారు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవాన్ని కొన్ని నెలలుగా జరుపక పోవడం వలన పౌరులకు హక్కులపై అవగాహన లేకుండా పోతుందని అన్నారు. తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇకపై మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రతినెలా పౌర హక్కుల దినోత్సవాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగయ్యపల్లి గ్రామ బిజెపి అధ్యక్షుడు పోగుల యాదగిరి,దళిత సంఘాల నాయకులు మాదాసి స్వామి,మాదాసి ప్రభాకర్,గుండాల మల్లస్వామి,మాదాసి సాంబయ్య పాల్గొన్నారు.



## ఉచిత యునాని వైద్య యోగా శిబిరం

**వరంగల్ ఈస్ట్, నవంబర్ 20 (జనంసాక్షి) :** భీమ్ నగర్ కాలనీ, దర్గా కాజీపేట లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ వారు వరంగల్ ఆర్.డి.డి ప్రమీలా దేవి ఆదేశానుసారం ఉచిత యునాని వైద్య, యోగా శిబిరంను హనుమకొండ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. భాను కుమార్, గవర్నమెంట్ యునాని డిస్పెన్సరీ కాజీపేట మెడికల్ ఆఫీసర్ డా. అస్నా జబ్రీన్ , యోగ ఇన్స్ట్రక్టర్ లు ప్రభు చైతన్య, రేణుక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బస్తీ దవాఖాన పరిసర వాసులు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని,ఉచిత యునాని మందులను తీసుకొని అలాగే యోగ శిక్షణను అభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మా సిస్టులు తిరుమల్ రెడ్డి, దేవి, సిబ్బంది భానుమతి, లక్ష్మి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.




## ఘనంగా బాలల హక్కుల దినోత్సవం



**నడికూడ, నవంబర్ 20 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికుడ మండలం కంఠత్మకూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం రోజున అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం ప్రధానోపాధ్యాయుడు మాచర్ల బిక్షపతి అధ్యక్షత న ఘనంగా నిర్వహించారు. హక్కులను కాపాడుకుంటూ తోటి వారి జీవితాల్లో గౌరవాన్ని పెంపొందించడానికి కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు గౌరవప్రదంగా జీవించడం, విద్యా, వైద్యం, రక్షణ, స్వేచ్ఛ, ఆహ్లాదం పొందడం భాగస్వామ్యాన్ని అందుకోవడం మా జన్మ హక్కు అని ప్లకార్డులతో జాతీయ జెండా చేతబూని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ ఆర్. రజిత, గ్రామ కార్యదర్శి భార్గవి, రాజు, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్మల్లో 'చలో ఝాడూ యాత్ర' విజయవంతం

### ఆప్ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్



**నిర్మల్ బ్యూరో, నవంబర్20,(జనంసాక్షి):** ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ నాయకత్వంలో నాలుగు రోజులపాటు ప్రియదర్శిని నగర్, సాగర్ కాలనీల్లో నిర్వహించిన 'చలో ఝాడూ యాత్ర' విజయవంతంగా ముగిసింది. ప్రజల్లోకి వెళ్లి సమస్యలను తెలుసుకునే ఈ కార్యక్రమంలో రోడ్ల దుర్స్థితి, డ్రైనేజీ లోపాలు, వీధి దీపాల సమస్య, పారిశుద్ధ్య లోపాలు ప్రధానంగా వెలుగులోకి వచ్చాయి. ప్రజా సంక్షేమమే ధ్యేయమని, హైదర్ తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన సమస్యలను సమగ్రంగా నివేదించి పరిష్కార చర్యల కోసం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేస్తామని చెప్పారు. యాత్రలో పార్టీ నేతలు, బి శ్రీనివాస్, వినోద్, సాదిక్,సాజిద్, హైమద్, కార్యకర్తలు ,పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నాగుర్ల పరామర్శ



**నడికూడ, నవంబర్ 20 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్, కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రమేష్ తండ్రి మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా గురువారం రోజున రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం చైర్మన్ తాళ్ళ శామ్ రాజ్, డైరెక్టర్ తాళ్ళరవి ముదిరాజ్,మండల ఆరె సంఘం అధ్యక్షులు లోకటి నగేష్,తాళ్ళ పున్నం చందర్, కుమార్,సారంగపాణి,రవి,నవీన్, మీనయ్య,రమేష్, సాంబయ్య ,గణేష్,ఆనురాజ్ , నారగని రాకేష్ గౌడ్,నవీన్,సంపత్ రావు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## జిల్లా విద్యాధికారి దక్షిణామూర్తి

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 20 (జనంసాక్షి):** పట్టణ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి దక్షిణామూర్తి మాట్లాడుతూ, "గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. ప్రజల్లో సామాజిక, రాజకీయ, శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించడంలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని " అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు అనేక సామాజిక ఉద్యమాలకు గ్రంథాలయాలు వేదికగా నిలిచిన ఉదాహరణలను గుర్తుచేశారు. పుస్తక పఠనం మానసిక ఒత్తిడిని తగ్గించే ఉత్తమ మార్గమని, మంచి పుస్తకం మంచి మిత్రుడి వంటి సహచరమని తెలిపారు. "విద్యార్థి దశలో చదివే పుస్తకాలే భవిష్యత్తు దిశను నిర్ణయిస్తాయి. చిన్నప్పటి నుంచే పిల్లలు, పెద్దలు పఠనాన్ని అలవాటు చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మోక్షం గుండం విశ్వేశ్వరయ్య ట్రస్ట్ చైర్మన్ షేక్ జానీ 6 కుర్చీలు, పాఠకుడు సాయికిరణ్ 3 కుర్చీలు, ప్రకాశ్ ఎలక్ట్రికల్స్‌కు చెందిన వీరన్న 4 కుర్చీలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ట్రస్ట్ చైర్మన్ షేక్ జానీ, రిటైర్డ్ లైబ్రేరియన్ గూడ నరేందర్, గ్రంథపాలకులు జి.విజేందర్, చి.రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, భోగి యాదమ్మ, పుస్తక ప్రియుడు అబ్బగాని భాస్కర్, జంపాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలపడటం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం

## ప్రభుత్వం అందించే చేయూతను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి

**ఆత్మకూరు, నవంబర్ 20 (జనంసాక్షి):** ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువులో 100% సబ్సిడీపై ఉచిత చేప పిల్లలను విడుదల చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువులో 100% సబ్సిడీపై ఉచిత చేప పిల్లలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున చేప పిల్లలను సరఫరా చేస్తూ 100% రాయితీపై ఇస్తున్నామన్నారు. మత్స్యకార జీవన విధానంలో పెను మార్పులు తీసుకు వస్తున్నామని, ప్రత్యక్షంగా మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికపరంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమని, పరోక్షంగా మన రాష్ట్రంలో చేపల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ఆత్మకూరు పెద్ద చెరువులో 7 లక్షల 35వేల పిల్లలను విడుదల చేసామన్నారు. పరకాల నియోజకవర్గం లో (227) చెరువులకు గాను మొత్తం (51.98) లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రభుత్వం మహిళా సంఘాలకు 60 శాతం సబ్సిడీతో మొబైల్ షిప్ అవుట్లేట్లను ఇవ్వడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వం అందించే చేయూతను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యశాఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ శ్రీపతి, ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ బీరం సునంద– సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, జిల్లా నాయకులు మార్క రజనీకర్ గౌడ్, కక్కర్ల రాజు గౌడ్, రవీందర్, అల్వాల రవి, తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**బెల్లంపల్లి, నవంబర్ 20, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మెట్ పల్లి గ్రామంలో గురువారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు గుండ్ల సోమారం మాజీ ఎంపీటీసీ దాగం రమేష్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారాలుకు అందజేశారు. మెట్ పల్లి గ్రామానికి చెందిన సున్నం చిన్నక్కకు 48 వేల రూపాయల చెక్కు మంజూరు కాగా అందజేశారు. ఈకార్యక్రమంలో డీసీసీ సభ్యుడు లావుడ్య రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఒరేం రామ్, నాయకులు దుగుట రమేష్, జాడి పవన్, రాంటెంకి బిక్షపతి, ఒరేం ప్రభు దేవ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులపై కేసు నమోదు



**బెల్లంపల్లి, నవంబర్ 20, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో గురువారం వరకట్న వేధింపులు, గృహహింస కేసు నమోదు చేసినట్టు నెన్నెల ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నెన్నెల మండల కేంద్రానికి చెందిన నందిని రాణికి హైదరాబాద్ కు చెందిన దినేష్ సింగ్ కు జూన్ 5, 2023లో సంప్రదాయబద్ధంగా పెద్దల సమక్షంలో వివాహం అయింది. పెళ్లి సమయంలో అబ్బాయి, అతని తల్లి తండ్రులు ఠాకూర్ రామచందర్ సింగ్, కవిత కట్నం కింద లక్షా యాభై వేల రూపాయలు, మూడు తులాల బంగారం డిమాండ్ చేయగా నందిని రాణి తల్లితండ్రులు ఇచ్చి వివాహం జరిపిం చారు. వివాహం అనంతరం భర్త, అత్త మామలుతో కలిసి హైదరాబాద్ లోనే ఉండేది. అక్కడ ఉన్న సమయంలో ఆమె భర్త, అత్త మామలు బావ బితేష్ సింగ్ లు అందరూ కలిసి నందినిని మానసికంగా, శారీరకంగా వేధించేవారని, అదనపు కట్నం తెమ్మని హింసించే వారని, కొన్నాళ్ళకు ఆమె గర్భవతి అని తెలిశాక అమ్మా యిని ఇంటి నుంచి తల్లి గారి ఇంటికి పంపించి, అప్పటి నుంచి తిరిగి తన భర్త, అత్తమామలు ఎవరు కూడా తిరిగి తీసుకు పోలేదని, నందిని రాణి ఇచ్చిన పిర్యాదు మేరకు వేధించిన నలుగురు వ్యక్తుల మీద గృహ హింస చట్టం, కట్నం వేధింపుల కేసు నమోదు చేసినట్టు ఎస్సై కే ప్రసాద్ వివరించారు.

# విద్యార్థుల భవిష్యత్‌కి వీవీల నియామకం

## వీవీల నియామకానికి సహకరించిన ఉపాధ్యాయులు, గ్రామస్థులు

**దస్తూరాబాద్, నవంబర్ 20 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రేవోజి పేట్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్నతికరనలో భాగంగా ఇది వరకు ఉన్న 7 వ తరగతి నుండి ఈ సంవత్సరంలో 8 వ తరగతిగా ఉన్నతికరణ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో ముగ్గురు విద్యా వాలింటర్ లను నియమించుకోవటం జరిగిందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు అందరు కలిసి ఒక్క వీవీ జీతం సమాకూరుస్తామని తెలిపారు. మిగిలిన ఇద్దరు వీవీ లలో విద్యార్థుల తల్లితండ్రులు ఒక్క వీవీ డబ్బులు ఇస్తున్నారని, గ్రామానికి చెందిన వంగల మధుసూదన్,ముడికే శ్రీనివాస్,బొమ్మన గోపి, వంగల సాయి,కోల మహేష్ కలిసి ఇంకో వీవీ కి జీతాలను ఇస్తున్నారని ఆయన తెలిపారు. వీవీలకు ప్రతి నెలవారి జీతంలో భాగంగా తహసి ల్దార్ బత్తుల విశ్వంబర్ చేతుల మీదుగా వారికి జీతాలను అందజేసామని ఆయన తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, గ్రామస్థులు తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్ కి సన్మానం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ సంతోష్, ఉపాధ్యాయులు వెంకటనారాయణ, శోభన్ ,రవీందర్, మంజుల, గ్రామస్థులు రాజన్న, రాజేందర్‌లు పాల్గొన్నారు.



# చెన్నారావుపేట సొసైటీ పాలకవర్గం కొనసాగింపు

## ఉత్తర్వులు జారీచేసిన జిల్లా సహకార శాఖ అధికారిని నీరజ

**చెన్నారావుపేట, నవంబర్ 20 (జనంసాక్షి):** చెన్నారావుపేట సొసైటీ పాలకవర్గాన్ని యధావిధిగా కొనసాగించాలని జిల్లా సహకార శాఖ అధికారిని నీరజ గురువారం ఉత్తర్వులను జారీ చేశారు. గత కొద్దిరోజులుగా సొసైటీల పాలక వర్గాలను రద్దు చేస్తూ పర్సన్ ఇన్చార్జిలను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. చెన్నారావుపేట సొసైటీ పర్సన్ ఇంచార్జిగా జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టార్ విజయభాస్కర్ రెడ్డి కొనసాగుతున్నారు. దీంతో సొసైటీ పాలకవర్గ సభ్యులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు హైకోర్టు యధావిధిగా సొసైటీ పాలకవర్గాలను కొనసాగించాలని తీర్పును ఇచ్చింది. దీంతో జిల్లా సహకార శాఖ అధికారిని నీరజ పాలకవర్గం యధావిధిగా కొనసాగాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మళ్లీ చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ గా చింతకింది పాటు పాలకవర్గ సభ్యులు యధావిధిగా కొనసాగనున్నారు.

# పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహించదు



**కాసిపేట నవంబర్ 20 (జనంసాక్షి):** కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామ పంచాయతీని గురువారం డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీష్ కుమార్,ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ లోని పారిశుద్ధ్య పనులను మరియు గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా జరగాలని ఆదేశించారు. గ్రామంలో నిరంతరం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి శేగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి కి తగు సూచనలు చేశారు. అనంతరం వైకుంఠధామంని సందర్శించి అందులో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించవలసినదిగా ఆదేశించారు తదుపరి సిగ్రిగెషన్ షెడ్ ను సందర్శించి ఎరువు తయారీ విధానాన్ని వివరించారు అదేవిదంగా 100 శాతం ఇంటి పన్నులు ఈ నెల 25 వ తేదీ లోపు వసూలు చేసి పంచాయతీ పద్దులో జమ చేయాలని ఆదేశించడం జరిగినది. అయన వెంట మండల పంచాయతీ అధికారి షేక్ సఫ్దర్ అలీ, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



**బెల్లంపల్లి, నవంబర్ 20, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని శిశుమందిర్ రోడ్ విస్తరణ పనులను గురువారం మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. బెల్లంపల్లి పట్టణంలోని సరస్వతి శిశమందిర్ రోడ్డు విస్తరణ పనులను మధ్యలో నుండి ప్రారంభించడంతో బస్తీ వాసులు ఆందోళన చెందారు. అక్కడున్న బహుళ అంతస్తులను ముట్టుకోకుండా మధ్యలో ఉన్న పేద, మధ్య తరగతి నివాసాల ముందు రోడ్లు ధ్వంసం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని టీపీవో చంద్ర శేఖర్ ని వివరణ అడగ్గా, వారు కోర్టు ఆర్డర్లను చూపిస్తున్నారని, వారికి కూడా మూడు రోజుల గడువు ఇచ్చామని తెలిపారు. తమకు ఉన్నత స్థాయి అధికారుల ద్వారా రోడ్డు మధ్యలో నుండి రెండు వైపులా 30, 30 ఫీట్లు తొలగించాలని అక్కడి వారికి నోటీసులు కూడా ఇచ్చామని మార్కింగ్ కూడా చేశామని వివరించారు.

## హైదరాబాద్ రోడ్డు ప్రమాదంలో ఖాదర్ పేట వాసి మృతి

### ఖాదర్ పేటలో అలుముకున్న విషాద ఛాయలు



**చెన్నారావుపేట, నవంబర్ 20 (జనంసాక్షి):** హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖాదర్ పేట వాసి మృతి చెందిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన దిడ్డి సంతోష్ (28) తన భార్య, ఇద్దరు కూతు ర్లతో బతుకుదెరువు కోసం గత ఆరు సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు వెళ్లాడు. హైదరా బాద్ లోని ఖాజాగూడలో వాచ్ మెన్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం పని నిమిత్తం ఖాజాగూడ సెంటర్ లో రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు కారు ఢీ:కొంది. ఈ ప్రమాదంలో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య అరుణ, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. బతుకు తెరువు కోసం వెళ్లి వాచ్ మెన్ గా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో సంతోష్ మృతి చెందడంతో ఖాదర్ పేట గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

## ఆర్థిక సాయాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు




**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో నంబర్ 20 (జనంసాక్షి) :**పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కోరారు. గురువారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండల కేంద్రంలో గల రైతు వేదికను 23 కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లలకు ప్రభుత్వం సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో సత్యనారాయణ, లబ్దాదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### సిఐ శశిధర్ రెడ్డి, కమిషనర్ రాజు



**రామకృష్ణాపూర్,నంబర్ 20 (జనంసాక్షి):** నేటితరం విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ రాజు అన్నారు. పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడి యంలో అండర్ 17, అండర్ 14 బాలబాలికలకు గురువారం నిర్వహించిన జిల్లా, జోనల్ స్థాయి ఎంపిక పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడంలో వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రుల సాహకారం తప్పనిసరని సూచించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈ పోటీల్లో సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ ఎండి.యాకుబ్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సెక్రెటరీ బెల్లం శ్రీనివాస్, ఉపాధ్యాయులు దుబ్బ శ్రీనివాస్, విజయ్, వహీదా బేగం, సంతోష్, మల్లిక, క్రీడాకారులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన

### జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ రవి రాథోడ్



**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 20 (జనంసాక్షి):** జిల్లాలో ప్రైవేట్ వైద్య సేవలపై పర్యవేక్షణలో భాగంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మి నర్సింగ్ హోం, జీవనజ్యోతి హాస్పిటల్, ఆయుష్ హాస్పిటల్, ఆరోగ్య హాస్పిటల్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జిల్లాలో సిజేరియన్ ప్రసవాలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధికంగా జరుగుతున్నట్లు గుర్తించాం. అవసరమున్నప్పుడే సిజేరియన్ చేయాలి. నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిత ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ రద్దుకు కూడా వెనకాడము," అని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్లు ప్రతీ నెల 5వ తేదీలోపు ఫామ్%-%ఎఫ్‌లను జిల్లా కార్యాలయానికి సమర్పించాల్సిందిగా, వాటిని ప్రతిరోజూ పీసీపీఎన్‌డీటీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేస్తూ, "అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కాన్ గదుల్లో, వేచి వున్న హాలుల్లో 'ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు' అనే బోర్డులు తప్పనిసరిగా ప్రదర్శించాలి," అని పేర్కొన్నారు. ఎంటిపి చట్టం ప్రకారం నమోదు చేసుకున్న ఆసుపత్రులు మాత్రమే గర్భవిచ్ఛిత్తి చేయాలని, నమోదు లేని ఆసుపత్రులు అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, ఆసుపత్రులు అత్యవసర ఫోన్ నంబర్లు, సేవల రుసుముల వివరాలు, వైద్యుల అర్హతలు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు, పీసీపీఎన్‌డీటీ సర్టిఫికేట్లను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలన్నారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేయాలని, సిబ్బంది అర్హత సర్టిఫికేట్లు ఆసుపత్రిలో ఉంచాలని, సిబ్బంది లేదా వైద్యుల్లో మార్పులు వచ్చినట్లయితే ముందస్తుగా శాఖకు తెలియజేయాలని సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ మండలి సర్టిఫికేట్లను సమయానికి రీన్యువల్ చేయాలని ఆదేశించారు. విదేశాల్లో ఎంబీబీఎస్ చదివిన వారు భారత ప్రభుత్వ అర్హత పరీక్ష ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందని, ఎంబీబీఎస్‌కు సమానమైన డిగ్రీ ఉండి ఎం.డి.గా పేర్కొనడం చట్టవిరుద్ధమని, అలా చేస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శశిజ్యోత్స్న, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, నోడల్ అధికారి డాక్టర్ ప్రత్యూష, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజు, హెచ్ఈఓ లోక్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి

### చెక్కులు అందజేత

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 20 (జనంసాక్షి) :** హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 11 మందికి రూ. 6 లక్షల 25 వేల విలువైన చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి నిజమైన వరమని చెప్పారు. ఎన్నో వేలాది పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయనిధి అండగా నిలుస్తోందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సీఎం సహాయము అందేలా కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. సీఎం సహాయనిధి అందేలా కృషి చేసినందుకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నెక్కొండలో 26,956 ఎకరాల్లో

### వానాకాలం పంటలు

**నెక్కొండ, నవంబర్ 20 (జనంసాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని మండలంలో వానాకాలం పంటల సాగు మొత్తం 26,956 ఎకరాలకు చేరినట్లు తహసీల్దార్ వేముల రాజ్ కుమార్ చైర్మన్ తెలిపారు. గురువారం లైన్ డిపార్ట్మెంట్లతో కలిసి పంటల విస్తీర్ణంపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండలంలో ఎక్కువగా పత్తి, వరి, మొక్క జొన్న పంటలు సాగులోకి వచ్చాయని వివరించారు. సమావేశంలో యంపి యస్ ఓ హనుమంతు నాయక్, ఏ ఓ నాగరాజు, ఇరిగేషన్ ఏ ఈఈ చందన, ఏఈఓలు రాజేష్, రఘు పాల్గొన్నారు.



## శాశ్వత గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి

### ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో నంబర్ 19 (జనంసాక్షి) :** కాగజ్ నగర్ పట్టణంలో శాశ్వత గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు తెలిపారు. గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నియోజవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో గ్రంథాలయ భవనాలు నిర్మించి విద్యార్థు లకు , యువకులకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులు వసతులు లేక విద్య ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ /జిల్లా విద్యాధికారి దీపక్ తివారి, బిజెపి నాయకులు అరిగెల నాగేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ అల్బిన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ సదానందం పాల్గొన్నారు.

## మురికి కాలువల నిర్వహణను బాగు చేయాలి

### - సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 20 (జనంసాక్షి):** కాగజ్ నగర్ మున్సిపాలిటీలో మురికి కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటి నిర్వహణను బాగుపరచాలని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల మున్సిపల్ కమిషనర్ రాజేందర్ ను ఆదేశించారు. గురువారం పట్టణానికి చెందిన చెందిన కొందరు వ్యాపారులు సమస్యను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ మున్సిపల్ అధికారులతో కలిసి మార్కెట్లో సందర్శించారు. రోడ్లు గుంతల మయంగా ఉన్నాయని, మురికి కాలువలు అస్తవ్యస్తంగా ఉండడంతో మురికి నీరు రోడ్లపైకి వస్తుందని అన్నారు. దీంతో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ మాట్లాడుతూ మున్సిపాలిటీకి కొత్తగా యుఐడిఎఫ్ పదం కింద 18 కోట్ల 70 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే మురికి కాలువలకు మరమ్మతులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.



# ట్రాక్టర్ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్



**ఏటూరునాగారం,నవంబర్ 20(జనంసాక్షి):** గత నెల అక్టోబర్‌లో 13తేది రాత్రి ఏటూరునాగారం గ్రామానికి చెందిన దొడ్డ సాంబయ్య తన యొక్క ట్రాక్టర్ ని అమ్మ హాస్పిటల్ పక్కన కంకర వద్ద పార్కు చేసి ఉంచగా గుర్తు తెలియని దొంగలు అట్టి ట్రాక్టర్ ట్రాలీని దొంగతనం చేసుకొని పోయినారు. అతని ఫిర్యాదు మేరకు ఏటూరునాగారం పోలీసులు కేసు నమోదు చేసినారు. ములుగు జిల్లా ఎస్పీ డా శబరిష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం అడిషనల్ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో రెండు బృంధాలుగా ఏర్పడి విచారణ కొనసాగిస్తుండగా బుధవారం 19న సిఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సైలు రాజ్ కుమార్ మరియు నరేష్ లు ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి ట్రాక్టర్ పై వస్తూ పోలీసు వారిని చూసి ట్రాక్టర్ ని పక్కకు ఆపి పరిగెత్తుతుడగా అనుమానంతో ఆ వ్యక్తిని పట్టుకొని పక్కనే ఉన్న ట్రాక్టర్ నీ పరిశీలించి చూడగా అది ఈ అక్టోబర్ లో ఏటూరు నాగారంలో దొంగ తనం అయిన ట్రాక్టర్ నెంబర్ టి ఎస్ 25 సి 3624 ట్రాలీ నెంబర్ ఏపీ 26 ఏటి 9071 గా గుర్తించడం జరిగింది. అట్టి వ్యక్తిని విచారించగా అతని పేరు పుప్పాల సాయి ప్రకాష్ తండ్రి వెంక టేశ్వరరావు, వయస్స 42, కులం కాపు, వృత్తి ట్రాక్టర్ మెకానిక్, గ్రామం భూపాలపట్నం, బీజాపూర్ జిల్లా చత్తిస్గడ్ అని అతను మరియు అతని స్నేహితుడు యాలం గణపతి అక్టోబర్ 13తేదీ న ఏటూరు నాగారం వచ్చి అమ్మ హస్పటల్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పెట్టి ఉంచిన దొడ్డ సాంబయ్య టాక్టర్ మరియు ట్రాలీ దొంగిలించారని, ఇన్ని రోజులు ఈ ట్రాక్టర్ ని వారి ఊరికి తీసుకెళ్లి పొలం వద్ద ఉంచారని, వరంగల్ తీసుకెళ్లి అమ్ముదాం అనుకొని వెళ్తుంటే పోలీసు వారు పట్టుకున్నారని నేరం ఒప్పుకున్నారు. దానితోపాటు ఆ ఇద్దరు నిందితులు 2024లో చిన్నబోయినపల్లి లోని గ్రామపంచాయతీకి సం బంధించిన ట్రాక్టర్ ని కూడా దొంగిలించారని అధి ప్రస్తుతం యాలమ్ గణప తి దగ్గర ఉంధనీ తెలిపారు . ఆ తరువాత ఆ వ్యక్తి ని స్వాదీనపర్చుకున్న ట్రాక్టర్ తో సహా రిమాండ్ నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తీసుకురావడమైనది. ఈ కేసును చేదించిన సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ లు రాజ్ కుమార్, నరేష్, హెడ్ కానిస్టేబుల్ బాబాజీ, కానిస్టేబుల్ లు గోపి, చంద్రమోహన్, హరీష్ లను ఏటూరునాగారం అడిషనల్ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ అభినందించారు.

## ఇటుక బట్టీల్లో ఉంటున్న పిల్లలను బడిలో చేరిపిచ్చిన ఉపాధ్యాయులు



**నెక్కొండ, నవంబర్ 20 (జనంసాక్షి):** నెక్కొండ మండలం కేంద్రం లోని వాగు పక్క ఇటుక బట్టి కేంద్రంలో ఇటుక తయారు చేసే కూలీల పిల్లలు పాఠ శాలలకు వెళ్లలేక ఇటుక బట్టి వద్దనే ఉంటున్నారు . ఈ విషయాన్ని తెలుసుకున్న నెక్కొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.జాన్ నాయక్, పాఠశాల బృందం అక్కడికి వెళ్లి వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది, అదేవిధంగా చదువుకున్న పిల్లలు, చదువు లేని పిల్లల మధ్య భేదం గురించి వివరించడం జరిగింది. ఇటుక బట్టీలలో పనిచేస్తున్న 10 మంది బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఇటుక బట్టి యజమాని రణధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో చేర్పించడం జరిగింది. పాఠశాలలో చేరిన విద్యా ర్థులకు ఒక జత యూనిఫామ్ పాఠ్య పుస్తకములు ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో నెక్కొండ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ బి.జాన్ నాయక్, ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి,మాలతి,కుమార్ రెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు ఘనంగా స్వాగతం




**నిర్మల్ రూరల్,నవంబర్ 20 (జనంసాక్షి):** ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లోఈనెల18వ తేదీన జరిగిన కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక "జల సంచయ్– జన భాగీ దారి"అవార్డును స్వీకరించి గురువారం జిల్లా కలెక్టరేట్ వచ్చిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు వద్ద అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కలెక్టర్ కు అధికారులు పూలమాలలు ,బ్యాండ్ మేళాలతో స్వాగతం పలికారు.పలువురు అధికారులు కలెక్టర్ కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి జల అవార్డుల్లో భాగంగా దక్షిణాది రాష్ట్రాల విభాగంలో నిర్మల్ జిల్లా రెండవ స్థానంలో నిలవడం గర్వకారణం అని తెలిపారు.అలాగే జిల్లాకు కోటి రూపాయల రివార్డు లభించడం విశేషమని అన్నారు.అధికారుల సమిష్టి కృషి,ప్రజల విలువైన భాగస్వా మ్యంతోనే ఘనత సాధ్యమైందని తెలిపారు.భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పనిచేసి జిల్లాకు మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు.జిల్లాకు ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు రావడంతో సర్వత్ర వర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్,ఆర్డీవో రత్న కళ్యాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు కలెక్టర్ ను కలిసి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రామయ్యను సన్మానించిన కవి 'శంకరమంచి'

**పాలకుర్తి, నవంబర్ 20(జనంసాక్షి) :** ప్రముఖ విద్యావేత్త, చుక్కా రామయ్య జన్మదినం సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో పాలకుర్తికి చెందిన ప్రముఖ కవి శంకరమంచి శ్యాంప్రసాద్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సామాజిక స్పృ హ, దార్శనికత గల విద్యావేత్త రామయ్య అని అన్నారు. తాను రచించిన ఉద్యమ జీవి చుక్కా రామయ్య అనే గ్రంథాన్ని మాజీ మంత్రి కేటీఆర్ కు అందచేసినట్లు తెలిపారు. రామయ్య స్వగ్రామం, ఆయన వెంట గూడూరు గ్రామస్తులు అనుముల ఎల్లయ్య. ఆర్తి పరాంకుశం ఉన్నారు.



## ఐక్యత తోనే సమస్యలు పరిష్కారం

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఖాజాశరీఫ్



**పాలకుర్తి, నవంబర్ 20(జనంసాక్షి):** ఉద్యోగులు ఐక్యంగా ఉండి పోరాడుతేనే సమస్యలు పరష్కారమవుతాయని, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు ఖాజాశరీఫ్ అన్నారు. గురువారం మండల కేం ద్రంలోని రైతు వేదికలో యూనిట్ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఖాజాశరీఫ్ హాజరై మాట్లాడారు. అన్ని శాఖల ఉద్యోగులు సమన్వయంతో ఐక్యంగా ఉండి ఉధ్యమాలు చేస్తే సమస్యలు పరిష్కారమవుతాయని సూచించారు. యూనిట్ పరిధిలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సమావేశం లో తాలూకా అధ్యక్షుడు బక్క మహేశ్, హఫీజ్, నాగార్జున, రౌండ్ల శ్రీనివాస్ రెడ్డి. అరుణ, కాసర్ల రాజు, శ్రీధర్, శివప్రసాద్, వెంకటేశ్వరచారి, నవీన్, యుగెందర్, చంద్రశేఖర్, సతీష్, సంతోష్, రేణుక పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా ఎంపిక పోటీల గోడప్రతులను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, నవంబర్ 20(జనంసాక్షి):** అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేపటి నుం చి జిల్లాలో నిర్వహించబోయే బాలికల అండర్ 14, అండర్ 16 ఖే లో ఇండియా ఖేలో ఇండియా జిల్లా స్థాయి ఎంపిక పోటీలు రేపటి నుంచి నిర్వహించనున్నారు. ఈ ఎంపిక పోటీలకు సంబంధించి గోడప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సాయ ంత్రం తన ఛాంబర్లో విడుదల చేశారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థుల్లో నైపుణ్యాలు దాగి ఉన్నాయని, ఇటువంటి పోటీల ద్వారా వాటిని వెలికి తీయాలని అన్నారు. ఎంపిక పోటీలు పగడ్బందీగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ ఎంపిక పోటీల్లో అధిక సంఖ్యలో విద్యార్థులను భాగస్వామ్యం చేయా లని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ భోజన్న, డివైఎ స్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్యాము ల్, ఎస్జిఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, గిరిప్రసాద్, ఉన్నారు.

## పసుల శివ కుటుంబ సభ్యులను పరామర్శించిన

### బీఆర్ఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అర్ఎస్ ప్రవీణ్ కుమార్



**ఆత్మకూర్, నవంబర్ 20 (జనంసాక్షి):** ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన స్వేరోస్ నాయకుడు పసుల శివ ఆకస్మికంగా చనిపోవడంతో, అతని కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,స్వేరోస్ వ్యవస్థాపకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. గురువారం అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నీరు కుళ్ళ గ్రామానికి వెళ్లి శివ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శివ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. స్వేరోస్ సంస్థ లో శివ చురుగ్గా పనిచేశారని ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర నాయకులు చింత సదానందం, పుల్ల కిషన్,మంద శ్యామ్, టీయూడబ్యుజే జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం రాజ్ కుమార్, స్వేరోస్ నాయకులు మంద మనోజ్, తెలూరి సురేష్, ఎల్టూరి సాయి, సుభద్ర శ్యామల, ఒంటరి చక్రీబొల్లే మధుకర్, శనిగరం సహజాన్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**పాలకుర్తి, నవంబర్ 20 (జనంసాక్షి):** ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గురువారం రాజీవ్ చౌరస్తాలో ఆ సంఘం నాయకులు వాల్పోస్టర్ ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చిక్కుడు రాములు మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో మత్స్యకార్మిక జెండాలను ఎగురేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాచెర్ల ఎల్లయ్య, మామిండ్ల లక్ష్మన్, నీరటి చంద్రయ్య, సోమయ్య, మోకాటి యాదగిరి, బాలబోయిన నరేష్, వెంకన్న, మామిండ్ల యాకన్న, తరాల గోపాల్, ఎల్లస్వామి, ప్రశాంత్, పాల్గొన్నారు.



# ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరపాలి

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రప్రభుత్వం జరుపుతున్న మావోయిస్టుల ఎన్ కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేని శంకర్ తో కలిసి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ కౌంటర్లపై అనేక అనుమానాలు ఉన్నాయని, మావోయిస్టుల ఎన్ కౌంటర్ లపై స్వయంగా సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులను కోర్టుకు సరెండర్ చేయకుండా టెర్రరిస్టుల మాదిరిగా చంపడం సరికాదన్నారు. అలాగే మావోయిస్టులు కూడా పునరాలోచన చేయాలని, తమ పంథా మార్చుకోవాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదని ఇప్పటికే కొందరు బయటికి వచ్చారని, మిగిలిన వారు కూడా తమ పంథా మార్చుకొని కమ్యూనిస్టులతో కలిసి రావాలని కోరారు. దేశంలో బిజెపి ప్రభుత్వం నరహంతక పాలన సాగిస్తున్నదని, కేవలం కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పనిచేస్తున్నదన్నారు. ఇటీవల ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి చెందిన రూ.33 వేల కోట్లను ఆదానీ గ్రూపులో పెట్టుబడి పెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడేందుకు వామపక్ష ప్రజా తంత్ర శక్తులు బలపడాలన్నారు. అందుకు మావోయిస్టులు కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు మోటపలుకుల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి జి సుధాకర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజ్ సతీష్, మాతంగి రామచందర్, కొరిమి సుగుణ, నూకల చంద్రమౌళి, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, గోలి లావణ్య, పొన్నగంటి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 20 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో డాక్టర్ రాజయ్య సమీప బంధువు సింగపురం లక్ష్మి (చిన్ని) మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి , స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గురువా రం వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పిం చి, మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూ తి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్, మారపెల్లి ప్రసాద్, మాజీ ప్రజా ప్రతి నిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత




**పాలకుర్తి నవంబర్ 20 (జనంసాక్షి):** నిరుపేదలకు బాసటగా నిలుస్తూ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేతనందిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన చిట్యాల యాకన్న (డ్రైవర్) కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, మృతుడి కుటుంబాన్ని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పరామర్శించి. 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేసి. ట్రస్ట్ తరపున బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. కాటబత్తిని సోమన్న(ఎస్సార్ టీ పాయింట్) వారి సహకారంతో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. , ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధి గుగ్గిళ్ళ రాజు, మృతుడి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు

### మాజీ మంత్రి దయాకర్ రావు



**పాలకుర్తి, నవంబర్ 20(జనంసాక్షి):** ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య జన్మదినం సందర్భంగా గురువారం హైదరాబాద్ లో ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రామయ్యకు శుభాకాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజవర్గం పోరాటాల పురిటిగడ్డపై రామయ్య జన్మించారని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జైలుకు జీవితం కూడా అనుభవించిన పోరాట యోధుడని గుర్తు చేశారు. అటు వామపక్ష భావజాలంతో చదువుకొని ఐఐటీ స్థాయికి ఎదిగిన గొప్ప విద్యావేత్త అని అన్నారు. క్రమశిక్షణతో వందలాది మందికి విద్యాబుద్ధులు బోధించిన గొప్ప అధ్యాపకుడని అన్నారు. దేశంలోనే ఐఐటీని నెలకోల్పి ఐఏఎస్, ఐపీఎస్ లను అందించిన గొప్ప విద్యావేత్త అని కొనియాడారు. ఆయన సెంచరికి చేరువలో ఉన్న రామయ్య మరింత ఆరోగ్యంగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు.

## మూడు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మూడు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన స్థానిక అధికారులకు తగు సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు స్థానిక సంస్థలకు ఎన్నికలు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున దానికి అనుగుణంగా మండలాల వారిగా పూర్తి షెడ్యూల్‌ను సిద్ధం చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో శాంతి భద్రతలు, సిబ్బంది కేటాయింపు, తదితర అంశాలపై ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ శ్రీలత, డిఆర్డిఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 20 (జనంసాక్షి) :** అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం అన్నిటికంటేగొప్పదని,శ్రీ మహాదేవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కూరెల్ల పెద్ద ఉపేందర్ రేణుక దంపతులు అన్నారు.గురువారం అమావాస్య పురస్క రించుకొని రఘునాథ్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు రామచంద్రం, బచ్చు లీలావతి జ్ఞాప కార్థం వారి కుమారులు కూతుర్లు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలోఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ మహా శివునికి ప్రత్యే క పూజలు, అర్చనలు అభిషేకలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఉపేందర్ గుప్తా మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతినెల అమావా స్యనిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దాతలు సాయ సహకారాలు అందించాలని ఆయ న పిలుపునిచ్చారు. ఆలయాన్ని అభివృద్ధి కొరకు అందరూ పాటు పడాల న్నారు. ఈ కార్యక్రమంలో సీని యర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి, రామ చంద్రం, వేణు, మురళి కూతుర్లు, లింగయ్య,బచ్చు శ్రీను, మల్కాపురం చంద్రమౌళి గౌడు మంతెన ఉప్పలయ్య, గ్రామ ప్రముఖులు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గ అమ్మవారికి

### పంచామృత అభిషేకం



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 20 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొం డ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో కార్తీకమాసం అమావాస్య సందర్భంగా గురువారంరోజున అమ్మవారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, తదిత ర పూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహిం చారు. పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్ర మా నికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసా దాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడి కంటి వరుణా చార్యులు, దేవలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు మహిళలు, పాల్గొన్నారు.

## ఎంపీఓగా విధుల్లో చేరిన మహేందర్



**మంగపేట నవంబర్ 20 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నూతన ఎంపీఓగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్. గతంలో ఇక్కడ ఎంపీఓగా విధులు నిర్వహించిన పొదిళ్ల శ్రీనివాస్ సమ్మక్కసారలమ్మ తాడ్వాయి మండలంలో మేడారం జాతర నిర్వహణలో భాగంగా తాడ్వాయి మండలానికి డిప్యూటేషన్ పై వెళ్లడంతో ఆయన స్థానంలో అదే మండలంలో ఎంపీఓ గా విధులు నిర్వహిస్తున్నటువంటి జి.మహేందర్ ను మంగపేట మండలానికి డిప్యూటేషన్ చేయడంతో ఆయన ఇక్కడ విధుల్లో చేరినట్లు ఎంపీడీవో బానోత్ బద్రు గురువారం ఒక ప్రకటన తెలిపారు.

## టీఎం కెఎం కేఎస్ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 20 (జనంసాక్షి)** : కరీంనగర్ పట్టణలో ఈనెల25,26వ తేదీలలో జరిగే తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం (టీఎం కెఎం కేఎస్) రాష్ట్ర 4వ మహాసభ వాల్ పోస్టర్ ను జనగా మ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ పట్టణ కేంద్రంలో గురువారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా టీఎం కెఎం కేఎస్ మండల అధ్యక్షుడు గోనెల వెంకన్న ముది రాజ్ మాట్లాడుతూ మత్స్య కార్మికులు అధిక సంఖ్య లో హాజరై రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమ ంలో మండల అధ్యక్షుడు గొనెల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి లింగనబోయిన రాజు, మహిళా మండల బాధ్యులు పిట్టల స్వరూప, మండల నాయకులు శంకర్, గోనెల రాజయ్య, మేడ బోయిన అరుణ, పిట్టల విజయ్, బాలబోయిన శిరీష, పిట్టల భద్రమ్మ పాల్గొన్నారు.

జనంసాక్షి

# పంటల కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ బ్యూరో, నవంబర్20 (జనంసాక్షి) :** జిల్లాలో పంటల కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంటల కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి,సోయా,పత్తి,మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించి కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 14,760.56 క్వింటాళ్ల వరి ధాన్యం,5,746 క్వింటాళ్ల సోయా,7,715 క్వింటాళ్ల మొక్కజొన్న,66,140 క్వింటాళ్ల పత్తి పంటను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.రైతులు పండించిన పంటను ప్రభుత్వం



పూర్తిగా కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు.తగు తేమ శాతం వచ్చిన తరువాతే రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం సీసీఐ ద్వారా ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేస్తుందని తెలిపారు.7 క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చిన రైతులు తమ వివరాలను మండల వ్యవసాయ అధికారుల ద్వారా నమోదు చేయించి, పంట ఉత్పత్తి పరిశీలన చేపట్టించుకోవాలన్నారు.ఆ వివరాలను కొనుగోలు కేంద్రాలకు అధికారులు అందజేస్తారని తెలిపారు. జిల్లాలో మొత్తం 351 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కేంద్రాలకు వచ్చిన ధాన్యానికి వంద శాతం ట్యాబ్ ఎంట్రీలు పూర్తిచేయాలని,ప్రతీ కేంద్రంలో ప్యాడి క్లీనర్లను ఉపయోగించాలని సూచించారు.కేంద్రాల నిర్వాహకు లు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. పంటల కొనుగోలులో రైతులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా అన్ని కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. పత్తి రైతుల సౌకర్యార్థం 1800 599 5779 టోల్ ఫ్రీ నెంబరు,88972 81111 వాట్సాప్ నెంబర్లు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్,పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, మార్కెటింగ్ అధికారి గజానంద్ పాల్గొన్నారు.



## ఎస్సీ బాలుర వసతి గృహం తనిఖీ

**మహదేవపూర్, నవంబర్ 20 (జనంసాక్షి) :** ఎస్సీ బాలుర వసతి గృహాన్ని గురువారం అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్టలో వండిన వంటకాలతోపాటు స్టాక్ రూపంలో ఉన్న సరులను గ్రుడ్ల నాణ్యతను పరీశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదేవిధంగా పిల్లలకు నాణ్యమైన ఎగ్స్ ను మాత్రమే ఉడకబెటి పెట్టాలని వార్డన్ కు సూచించారు.ఆలాగే హాస్టల్ ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని పరిశుభ్రంగా లేకపోవడం వల్ల దోమలు వ్యాపించి పిల్లలకు జ్వరాలు స్తంభవించడం జరుగుతుందని విద్యార్థులపట్ల నిర్లక్ష్యం చేయకుండా మెనూ ప్రకారం నాణ్యత గల భోజనం అందించాలని విధుల పట్ల ఆలసత్వం చేయాకుడదని వార్డన్ ను ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్ ఉన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : జ్వాలా ట్రస్ట్



**మంగపేట నవంబర్ 20(జనంసాక్షి) :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి అని జ్వాలా ట్రస్ట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడెల నరేష్, మునిగాల రాకేష్ గౌడ్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కమలాపురం జెడ్పీ పాఠశాలలోనీ విద్యార్థులకు కిడ్ జెన్ పాఠశాల కొండాపూర్ వారి సహకారంతో జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ టీ షర్ట్స్ లు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ గౌరవ సలహాదారుడు కోలగట్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని రానున్న పదవ తరగతి పరీక్షలలో మండల టాపర్ గా నిలిచే వారికి 10వేల రూపాయల నగదును పురస్కారంగా అందజేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్ట్స్ లను పంపిణీ చేసినందుకు గాను జ్వాలా ట్రస్ట్ , కిడ్ జెన్ పాఠశాల కొండాపూర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ చైర్మన్ నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, గౌరవ సలహాదారులు కోలగట్ల నరేష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ సమ్మారావు, ఉపాధ్యాయులు ఉత్పతల ప్రసాద్, నాగలక్ష్మి, నాగమ్మ, రమేష్, రాజేశ్వర్ రావు లు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ

● సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు, సిపిఐ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి



**గూడూరు, నవంబర్20 (జనంసాక్షి):** కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని,దేశంలో వంద సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు, సిపిఐ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం గూడూరు మండల కేంద్రానికి చేరుకున్న సిపిఐ బస్సు యాత్రకు మండల కార్యదర్శి మాలోత్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.అనంతరం అంబేద్కర్, కొమురం భీం విగ్రహాలకు నివాళులు అర్పించి నారు. ఈ సందర్భంగా అంబేద్కర్వం సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస రావు,సిపిఐ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ నుండి ప్రారంభమైన సిపిఐ బస్సు యాత్ర అరవ రోజు మహబూబబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చేరిందని, వందేళ్లు పూర్తిగా అధికారం ఉన్న ఎమ్మెల్యే లు, ఎంపీ లు, ఉన్న, లేకున్నా ప్రజల పక్షనా విశ్వాసంగా నిలబడి చరిత్ర కలిగిన టువంటి పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. దేశంలో రానున్న రోజులలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని, ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుం టున్నారని, బస్సు జాతాలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్,డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారపాక అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంట రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి రెడ్డి, మండల బాద్యులు చొప్పరి శేఖర్,మాలోత్ రవీందర్,మంద భాస్కర్, దాసరి సాయిలు,పూజారి రవి, కరుణాకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## 28, 29 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు

**తొరూరు నవంబర్ 20 (జనం సాక్షి) :** కార్మిక హక్కుల పరిరక్షణే ధ్యేయంగా సమరశీలమైన ఉద్యమాలు నిర్వహిస్తున్న సీఐటీయూ జిల్లా 4వ మహాసభలు ఈనెల 28, 29 తేదీల్లో మరిపెడలో జరుగనున్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. గురువారం తొర్రూర్ సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం పల్లెల వెంకటేష్అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మరిన్ని లాభాలు పెంచేందుకు 29 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు. లేబర్ కోడ్ ల అమలుకు దొడ్డి దారిన శ్రమ శక్తి నీతి, 2025 పేరుతో నూతన కార్మిక విధానం తెచ్చిందని విమర్శించారు. రాజ్యాంగంలోని సామాజిక న్యాయం, సమానత్వం, శ్రమకు తగిన గౌరవం లాంటి అంశాలకు విరుద్ధంగా నూతన కార్మిక విధానాన్ని ప్రకటించిందని విమర్శించారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు చట్టాలు అమలు కావడం లేదని, రవాణా రంగ కార్మికులకు నిర్దిష్ట



పనిగంటలు లేకుండా పోయాయని, హమాలీ, క్వారీ , స్ట్రీట్ వెండర్స్, ఇతర అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, మండల కన్వీనర్ జమ్ముల శ్రీను, నాయకులు బొల్లం అశోక్, కొమ్మనబోయిన యాకయ్య, ఇసం పెల్లి యాకన్న, నాగయ్య, ఎడ్ల ధర్మయ్య మంగళపల్లి నాగరాజు, పందుల మహేష్, పెద్ద వంగర మండల కన్వీనర్ వీరన్న కుమిడి రవి, శారద రజిత భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందాలి

నిర్మాణం ప్రపోజల్స్ సమర్పించాలన్నారు. ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల పరిశీలనలో రాష్ట్రంలో జిల్లాను 3 వ స్థానంలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి లో జిల్లా ను నాల్గవ స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల కృషిని అభినందించారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారుల సాంకేతిక సమస్యలను అధిగమించి పనులను జాప్యం చేయకుండా పూర్తి చేయాలని అన్నారు. విద్యుత్ అధికారులు తమ సిబ్బంది ని ప్రతి గ్రామంలోని సమస్యపై ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఆర్ అండ్ బి కి సంబంధించి పనులను టెండర్ పూర్తి చేసి పనులు మొదలయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో తండాల కు అవసరమైన చోట ప్రజలకు ఇబ్బందులకు గురి కాకుండా చిన్న చిన్న రిపేర్లు ఉంటే అత్యవసర పనులకు వాటిని సరిచేసి పనులను పూర్తి చేయాలని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే నియోజకవర్గం లో పలు సమస్యలను దిశ కమిటీ చైర్మన్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో కొత్త అభివృద్ధి కార్యక్రమాల పనులను త్వరితగతిగా ప్రారంభించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని అధికారులను సూచించారు. ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్, డిఆర్డీఓ శ్రీనివాస్ రావు, డిఎస్పీ రవీందర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలి

సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో ఆదాయం అధికంగా ఉంటుందని, ఈ విషయంపై రైతులకు వివరించి పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి తేమ శాతం, ఇతర నిబంధనల ప్రకారం నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేసేలా అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకుల సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని, గోనె సంచులు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు ఇతర సదుపాయాలను సమకూర్చి కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన తరువాత వారికి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక చర్యలను చేపడుతుందని, ఈ క్రమంలో రైతుల వద్ద నుండి పంట ఉత్పత్తులను సకాలంలో కొనుగోలు చేసి చెల్లింపులు చేసేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.

**కలెక్టర్ కు సన్మానం చేసిన అధికారులు**

అనంతరం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చినందుకుగాను జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**బీసీ నాయకుడు, న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్**



**నెక్కొండ, నవంబర్ 20 (జనం సాక్షి):** బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ నాయకుడు, న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెక్కొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయకపోవడం తీవ్ర అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలను మోసం చేసే ప్రకటనలు కాకుండా చట్టబద్ధ రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. బీసీలకు చట్టబద్ధ రిజర్వేషన్ అమలు జరిగిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరలని స్పష్టం చేశారు.

## గుండెపోటుతో మందల మధుకర్ రెడ్డి మృతి



**ములుగు/ వెంకటాపూర్, నవంబర్20 (జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామ ప్రజల మన్నన పొందిన నాయకుడు మందల మధుకర్ రెడ్డి గుండెపోటుతో అకాల మృతి నల్లగుంట గ్రామ ప్రజలను శ్లోకసముద్రంలో ముంచింది. గ్రామ ప్రజల సమస్యలను తన సమస్యగా తీసుకొని ప్రతి పనిని దగ్గర ఉండి చేపించేవాడు. తెలంగాణ ఉద్యమంలో ముందు నుంచి చురుగ్గా పాల్గొని తెలంగాణ తెచ్చుకునే దాక పోరాడిన వ్యక్తిగా కీలక పాత్ర పోషించారు.

## కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో చండీ హెూమం

- భక్తులతో కళకళలాడిన దేవాలయం



**భీమదేవరపల్లి, నవంబర్ 20 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో కార్తీక అమావాస్య పురస్కరించుకొని గురువారం చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకాలతో దేవాలయ ప్రాంగణం భక్తులతో సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమానికి వరంగల్ జోన్ ఉప కమిషనర్ సంధ్యారాణి,మెదక్ జిల్లా సిద్దిపేట్ డివిజన్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి హాజరై పూజల్లో పాల్గొన్నారు.స్థానిక భక్తులు గ్రామ ప్రముఖులు అర్చక వర్గం దేవాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో హెూమంలో పాల్గొని వీరభద్ర స్వామి అనుగ్రహం పొందారు. దేవస్థానం నిర్వహణాధికారి పి. కిషన్‌రావు హెూమం ఏర్పాట్లు,భక్తులకు సౌకర్యాల కల్పనలో పర్యవేక్షణ చేపట్టారు. చండీ హెూమం సందర్భంగా దేవాలయం శోభాయమానంగా అలంకరించబడగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్



**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 20(జనం సాక్షి):** గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని లక్ష్మి నర్సింగ్ హెూం, జీవనజ్యోతి హాస్పిటల్, ఆయూష్ హాస్పిటల్, ఆరోగ్య హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో సిజేరియన్ ప్రసవాలు ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించామని సిజేరియన్ చేయాల్సిన పరిస్థితులు వున్నప్పుడు మాత్రమే సిజేరియన్ ప్రసవాలు చేయాలని నిబంధనలను ఉల్లగించి ఎవరైనా చేసినట్లైతే వారి రిజిస్ట్రేషన్ కాన్సెల్ చేసేందుకు వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ల వారు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫామ్ ఎఫ్ లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, సరియైన విధంగా పూర్తిచేయాలని అదేవిధంగా వాటిని ప్రతిరోజూ పి సి పి ఎన్ డి పి వెబ్సైట్లో ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని, స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు.

## మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో బాలల హక్కుల దినోత్సవం




**నర్సంపేట నవంబర్ 20 ( జనం సాక్షి) :** నర్సంపేట పట్టణం లోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్ లో 'స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్', 'ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థ' ల ఆధ్వర్యంలో "అంతర్జాతీయ (ప్రపంచ) బాలల హక్కుల దినోత్సవం, 20 నవంబర్" సందర్భంగా బాలబాలికలకు బాలల హక్కుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల కరెస్పాండంట్/ప్రిన్సిపాల్ పాశికంటి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న షీ టీం ఎస్ఐ స్వాతి బాలలను ఉద్దేశించి మాట్లాడుచు బాలల హక్కులు సంపూర్ణం గా కాపాడబడినప్పుడే బాలలు స్వేచ్ఛ గా ఎదిగి అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తారని తెలియజేశారు. చదువు, స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ లాంటి బాలల హక్కులను ఖచ్చితంగా అమలు చేయాలి. బాలల హక్కుల్ని కాల రాయకండి, బంగారు బాల్యాన్ని బలి చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్,ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామి, కన్స్యూమర్ ఫోరమ్ విజలెన్స్ కమిటీ మెంబెర్ నాగెల్లి సారంగం గౌడ్, షీ టీం హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య, హెూమ్ గార్డ్స్ రమేష్, కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది నవిత, మీన, దామోదర్, బాలు, బాలబాలికలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 20 (జనంసాక్షి):** 2002 సంవత్సరంలో నమోదైన ఓటర్ల జాబితాను ప్రస్తుతం 2025 ఉన్న ఓటర్లతో పాటు వారి సంతానంలో ఉన్న ఓటర్లను స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ )లో సరిపోల్చడం జరుగుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీవోలు/ ఈఆర్వోలు, అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్లను నమోదు చేయడం, చనిపోయిన ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడం, ఓటర్ల జాబితాలో ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేయడం జరుగుతుందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సజావుగా సాగాలంటే బూత్ లెవెల్ అధికారులతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించే బూత్ లెవెల్ ఏజెంట్ల ఆవశ్యకత ఉందన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ల నిర్ణీత జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామీ రెడ్డి, డిపిఓ కల్పన, ఎలక్షన్ డిటి రంజిత్ కుమార్, వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, కాంగ్రెస్ తక్కల్లపల్లి రవీందర్ రావు , టిడిపి కె శ్యామ్, బిజెపి బి హరి శంకర్, వైఎస్ఆర్సిపి ఎన్ రజినీకాంత్, డీఎస్పీ జే అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక చేయుత



**గణపురం, నవంబర్ 20(జనంసాక్షి) :** గణపురం మండల కేంద్రానికి చెందిన చేను మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మొగిలి చిన్ననాటి స్నేహితులు 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూతనందించారు. మొగిలి కుమార్తె సరితకు రూ.5 వేలతోపాటు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. మొగిలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాళ్ల రంగయ్య నాగపురి శ్రీనివాస్ గౌడ్, దుర్గం రవీందర్ గౌడ్, ఎం అన్నపూర్ణ, ఝాన్సీజి, తిరుపతిరెడ్డిజి, రాందేవ్, కట్టంగూరిరాజగోపాల్ రెడ్డి, బొడిగ సదయ్య గౌడ్, ఒల్లాల రాంబాబు గౌడ్ ల్యాదల్లా శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ విశిష్టతపై వ్యాసరచన పోటీలు




**భీమదేవరపల్లి, న వంబర్ 20 (జనం సాక్షి) :** భారత రాజ్యాంగ విశిష్టతపై హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహి స్తున్నట్లు హుస్నాబాద్ జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి,మండల జేఏసీ చైర్మన్ దేగల సారయ్యలు తెలిపారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని ఎస్.ఆర్.టి కళాశాలలో గురువారం హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ ఏర్పాట్లపై సమావేశం జరిగింది. జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘ ప్రతినిధులు,జేఏసీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రచార కరపత్రాన్ని వారు విడుదల చేశారు. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 22న ముల్కనూర్ ఎస్.ఆర్.టి కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నెల 24న రాజ్యాంగ విశిష్టత అనే అంశంపై ముల్కనూరులో జరుగనున్న సదస్సులో కాకతీయ యూనివర్సిటీ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిమ్మ సుదర్శన్ ప్రధాన వక్తగా పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో చెప్యాల ప్రకాష్, రేణుకుంట్ల బిక్షపతి, డాక్టర్ ఏదులాపురం తిరుపతి,చుంచు ఐలయ్య, ఎదులాపురం మోగిలి,గాండ్ల పద్మ, వేముల జగదీష్,పెట్టెం కుమారస్వామి, తాళ్లపెల్లి ప్రభాకర్, ఎల్.బీ.మల్లేశం, ఎస్.డి.మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి వ్యాపారాల ఏర్పాటుకు కృషి చేయాలి

**జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి**



**ములుగు ప్రతినిధి, నవంబర్ 20(జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంతాలలో ఉండే స్థానిక యువత మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి వ్యాపారాల ఏర్పాటుకు ముందుకు రావాలని, పిఎంఈజిపి (ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్) పథకాలపై అవగాహన ఉండాలని ములుగు జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ కార్యాలయంలో ఇడిసి మేనేజర్ విక్రమ్ చాతరాజు మరియు అసిస్టెంట్ మేనేజర్ భుక్య శ్రీకాంత్ అద్వర్యంలో పిఎంఈజిపి (ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్స్) పై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ఉండే స్థానిక యువత మహిళ సంఘాల సభ్యులు స్వయం ఉపాధి వ్యాపారాలు ప్రారంభించడానికి ఆసక్తి చూపించాలని అన్నారు. అనంతరం ఇడిసి మేనేజర్ విక్రమ్ చాతరాజు, అసిస్టెంట్ మేనేజర్ భుక్య శ్రీకాంత్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులతో మాట్లాడుతూ వ్యాపారాలు ప్రారంభించడానికి అవసరమైన పత్రాలు, డీపీర్/ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, కెవిఐసి, డిఐసి బ్యాంకుల పాత్ర గురించి తెలియజేశారు. అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన సభ్యులు వారికి ఉన్న సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పార్సన్ అశోక్, ఎల్డీఎం జయప్రకాష్, ఈడీఎస్సి కార్పొరేషన్ తుల రవి, డిపిఎం శ్రీనివాస్, ఎపిఎం శ్రీనివాస్, డిఐసి జూనియర్ అసిస్టెంట్ రామేందర్, సిసిలు, లబ్దిదారులు పాల్గొన్నారు